విశాలాంధ్ర
శ్రీకాకుళం
ఆదివారం 29, డిసెంబర్, 2024

విద్యుత్ ఛార్జీల పాపం జగన్ దే : రాష్ట్ర డైరెక్టర్ గురజాపు రాము

విశాలాంధ్ర - రణస్థలం : జగన్ అసమర్థత, అవినీతి వల్లే విద్యుత్ ఛార్జీలు పెరిగాయ రూ.17 వేల కోట్ల విద్యుత్ ఛార్జీల భారం పెంచిందే జగనేనని రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము ఆరోపించారు. శనివారం మండలం కేంద్రంలో విలేఖ రలుతో మాట్లాడుతూ ఆనాడు నువ్వు చేసిన ఒప్పందం ఫలితమే నేడు కరెంటు ఛార్జీలు పెరిగాయన్నారు. ఎన్నికల తరవాత విద్యుత్ ఛార్జీల పెంచాలని ఈఆర్సీకి చెప్పింది నువ్వే కదా..అని జగన్ ను రాచేటి సుబ్రహ్మణ్యం నిలదీశారు. జగన్ పాప ఫలితమే ప్రజలపై రూ.17 వేల కోట్లకు పైగా విద్యుత్ ఛార్జీల పెంపు భారం పడిందన్నారు. కళ్లుమూసి పిల్లి పాలు తాగినట్లు ఇపుడు కరెంట్ ఛార్జీలు పెంచారంటూ వైసీపీ పార్టీ ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు.

ఈ నెల 30న విజయవాడలో పోరు దీక్షను జయప్రదం చేయండి

- ఫీజు రియంబర్స్మెంట్, వసతి దీవెన డబ్బులు విడుదల చేయాలి
- యువగలం పాదయాత్రలో ఇచ్చిన హామీమేరకు జీవో నెంబర్ 77 రద్దు చేయాలి
- ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజ్ రియంబర్స్మెంట్, వసతి దీవెన బిల్లులు విడుదల చెయ్యాలని ఈనెల 30 న విజయవాడ లో నిర్వహించనున్న పోరు దీక్షను ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిలు ఎన్.నాగభూషణం, ఎం.యుగంధర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ రవి కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావులు పిలుపు నిచ్చారు. స్థానిక ఎన్ ఆర్ దాసరి క్రాంతి భవన్ లో పోరు దీక్ష గొడపత్రికలను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, నెలలు గడుస్తున్నా, విద్యా దీవెన, వసతి దీవెనలను, (ఎమ్ టి ఎఫ్, అర్ టి ఎఫ్) మార్చింది కానీ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించడంలో అలసత్వం వహిస్తున్నారు అన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి విద్యాసంస్థల యాజమాన్యాల నుండి గురవుతున్నారని, ఇప్పటికే విద్యా సంవత్సరం పూర్తి చేసుకుని, ఫీజులు చెల్లించలేక కళాశాలల్లోనే సర్టిఫికెట్లు ఉంచి ఉన్నత విద్య చదవలేక, మరో పనికి వెళ్లలేక, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం, యాజమాన్యాల వద్ద 7 లక్షల మందిని విద్యార్థుల సర్టిఫికెట్లు ఉంచారన్నారు. యాజమాన్యాల దగ్గర సర్టిఫికెట్ ఉండడం ఎవరికి ప్రయోజనం అని ప్రశ్నించారు. మరో పక్కన ప్రభుత్వం యాజమాన్యాల అందరికి పూర్తిగా చెల్లిస్తాం, విద్యార్థులకు అడ్మిషన్స్ సమయాల్లో, పరీక్షల సమయంలో ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు పెట్ట కూడదు అనే స్పష్టమైన ఆదేశాలు లేకపోవడం వల్ల విద్యార్థుల వద్ద నుండే పేరు మోసిన కళాశాలలో ముక్కు పిండి ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు .ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ యంత్రాంగం వీటన్నిటిని చూస్తూ ఉన్నారు తప్ప కార్యాచరణ సిద్ధం కావడం లేదుని, ఉన్నత విద్యారంగానికి సంబంధించి జీవో నంబర్ 77 పై కూటమి ప్రభుత్వం నోరు మెదపడం లేదన్నారు. విద్యా సంవత్సరం అమలై విశ్వ విద్యా లయాలు, వాటి అనుబంధ ప్రైవేట్ కళాశాలలో, పీజీ అడ్మిషన్స్ కేవలం రియంబర్స్మెంట్ అందకపోవడం వల్ల పది లక్షల మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూర మవుతు న్నారన్నారు. ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ రూ. 2100కోట్లు వసతి దీవెన రూ. 1480 కోట్ల బకాయి లు విడుదల చేయాలని, జీవో నెంబర్ 77 రద్దు చేయాలన్నారు. ప్రభుత్వం పట్టించు కోకుంటే ఈ నెల 30వ తేదీన విజయవాడ నందు పోరు దీక్ష చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్ రాము, జిల్లా సహాయ కార్యదర్శి హరి, రాజు, ప్రవీణ్, రమేష్ కుమార్, శ్రీను, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ హాయాంలో రూ.17వేల కోట్ల విద్యుత్ ఛార్జీల పెంపు!

ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - నరసన్నపేట : వైసీపీ ప్రభుత్వ హాయాంలో మాజీ రాష్ట్ర ముఖ్య మంత్రి, వై.ఎస్.జగన్మోహన్రెడ్డి రాష్ట్ర ప్రజానీకానిపై సుమారు రూ.17 వేల కోట్ల విద్యుత్ ఛార్జీలు పెంచారని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. శనివారం స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ అసమర్థత, అవినీతి కార్యకలాపాల వలనే విద్యుత్ ఛార్జీలు పెరిగాయని, 2014వ సంవత్సరం టిడిపి ప్రభుత్వ హాయాంలో ఉన్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేసి, కమీషన్ల కక్కుర్తి కోసం జగన్మోహన్రెడ్డి రివర్స్ టెండరంగ్ పేరిట విద్యుత్ రంగాన్ని కుప్పకూల్చి, రాష్ట్ర ప్రజలపై తీవ్రమైన భారాన్ని మోపారన్నారు. అంతేకాక అనాడు జగన్ చేసిన ఒప్పంద ఫలితమే నేడు విద్యుత్ ఛార్జీలు పెరిగాయన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులను కప్పిపుచ్చుకొని, ఇటీవల వైసిపి విద్యుత్ ఛార్జీలు పెరిగాయని ధర్నా చేయటం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. జగన్ అవినీతి వలన గత ఐదేళ్ళలో తొమ్మిది సార్లు సుమారు రూ.1,29,503 కోట్లు భారం రాష్ట ప్రజలపై, డిస్కంలపై పడిందన్నారు.

విధి వంచిత కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : విధి వంచిత కుటుం బానికి ఉద్దానం హెల్పింగ్ సొసైటీ సభ్యులు చేయూతను అందించారు. మండలం అక్కుపల్లి గ్రామానికి చెందిన రాజమహేంద్ర.రాము కిడ్నీ వ్యాధితో 12 నవంబర్ నుండి డయాలసిస్ చేసుకుంటున్నారు. ఆయన భార్య కూడా థైరాయిడ్ పేషెంట్, తన పెద్ద కుమారుడు సతీష్ ఈ మధ్య కాలంలో గుండెపోటుతో తుదిశ్వాసను విడిచారు, చిన్న కుమారుడు ఇంటర్ పాస్ అయ్యారు. విద్యను మధ్యలో ఆపి కుటుంబ పోషణ కోసం చెన్నైలో పనిచేస్తున్న సమయంలో తండ్రి మరియు అన్నయ్య ఆరోగ్య పరిస్థితి సరిలేని కారణంగా ఇంటికి రావడం జరిగింది. రాము కుటుంబ కష్టాలను తెలుసుకున్న ఉద్దానం హెల్పింగ్ సొసైటీ సభ్యులు స్పందించి శనివారం ఆ కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో ఎటువంటి సహాయం కావాలన్నా తాను ముందు ఉంటామని సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొయ్యల.చంటి, అర్జీ.గిరి, కీలు.కమల, సైని.శాంతి, దున్న.సావిత్రి, సంగారు కిరణ్, సూళ్ళ చంటి, మౌళి,రాజేష్, సాగర్, మాజీ ఎంపీపీ సూరాడ. మోహనరావు మరియు గ్రామ యువత పాల్గొన్నారు.

కూటమి పాలనతోనే అభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే గొండు శంకర్ ఆధ్వర్యంలో పార్టీలో పలువురు చేరిక

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. మండలంలోని రాగోలుకు చెందిన నాయకులు విశాఖ ఏ కాలనీలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గొండు శంకర్ ఆధ్వర్యంలో పార్టీలో శనివారం చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా అందుతుందని చెప్పారు. గత వైసిపి పాలనలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని, తమను కనీసం నాయకులుగా కూడా గుర్తించిన పాపను పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే శంకర్ నాయకులకు, కార్యకర్తలకు గౌరవిస్తూ పార్టీని పటిష్టం చేస్తున్న విధానం తమకెంతగానో నచ్చిందన్నారు. నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ, ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వారికి అన్ని విధాలా అండగా ఉంటున్న శంకర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజల అభీష్టం మేరకే తాము కూటమి ప్రభుత్వంలో చేరుతున్నమని వారంతా ముక్తకంఠంతో వివరించారు. నాయకుడు పదవులు ఉంటేనే ప్రజల మధ్యన ఉంటానడం సరికాదని, పదవి ఉన్నా లేకున్నా శంకర్ లాంటి నాయకులు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటారని మరోసారి రుజువు చేశారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, నిత్యం అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న శంకర్లాంటి నాయకులు ప్రస్తుతం అవసరమని వారంతా తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రజా దర్బార్ లో ప్రజల సమస్యలను ప్రాధాన్యమిచ్చే శంకర్ నాయకత్వంలో పనిచేయడం తమకు అదృష్టంగా భావిస్తున్నామని వారు తెలిపారు. పార్టీలో చల్లారాజా వెంకటరమణ బాబు చల్లా గోవిందరావు, చల్లా రూపచంద్రశేఖర్, కోటికుప్పల సురేష్ బాబు తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే శంకర్ పార్టీ కొండువలను వేసి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సీర రమణయ్య, చిట్టి మోహన్, గేదెల శ్యామలరావు ఎందు చిన్నారావు పంచిరెడ్డి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల లోఘనంగా బిసిఎ హ్యాక్ స్పియర్ -2024 ఫెస్ట్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : స్థానిక ఆర్ట్స్ కాలేజీ రోడ్ లో గల కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో బిసిఎ కంప్యూటర్ డిపార్ట్ మెంట్ ఫెస్ట్ "హ్యాక్ స్పియర్ -2024" ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ఐతమ్ ఇంజనీరింగ్ కళాశాల ఆర్ఎండి డెపార్ట్ మెంట్ ప్రొఫెసర్ గాలి నాగేశ్వర రావు, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్వి వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ జిజి వి.సుబ్రహ్మణ్యం మరియు బిసిఎ హెడ్ చంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్, క్విజ్, పోస్టర్ ప్రెజెంటేషన్, కోడింగ్ కాంటెస్ట్ విభాగాలలో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ వి వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థి దశలో నైపుణ్యాలను మెరుగు పరచుకునేందుకు సైన్స్ ఫెస్ట్ లు బాగా ఉపయోగ పడతాయనీ ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్ నూతన టెక్నాలజీ ల గూర్చి అవగాహన కోసం ఇటువంటి ఫెస్ట్ లు ఎంతగానో ఉపయోగ పడతాయనీ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి జి నాగేశ్వర రావు మాట్లాడుతూ కంప్యూటర్ రంగం నేటి ప్రపంచం లో చాలా కీలకమనీ మిషన్ లెర్నింగ్, డేటా సైన్స్ కోడింగ్ విభాగంలో నైపుణ్యం పెంచుకున్న యెడల అత్యున్నత ఉద్యోగావకాశాలు లభిస్తాయనీ తెలిపారు. అనంతరం వివిధ విభాగాల్లో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిధి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ బి యస్ చక్రవర్తి, మరియు ఉపాధ్యాయ సిబ్బంది సహాయ సహకారాలను అందించారు.

జనవరి 3న జడ్పీ స్థాయి సంఘ సమావేశాలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు 2025 జనవరి 03వ తేది శుక్రవారం నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎల్.ఎన్.వి .శ్రీధర్ రాజా పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025, జనవరి 3వ తేది శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10.30 గం.లకు స్థాయి సంఘాల సమావేశం ప్రారంభం అవుతాయన్నారు. ఉదయం 10.30 గం.లకు 6వ స్థాయి, 11.30 గం.లకు 3వ స్థాయి, మధ్యాహ్నం 12.30 గం.లకు5వ స్థాయి సంఘం సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం 2.30 గం.ల నుండి 2,4,1 7స్థాయి సంఘాల సమావేశాలు జరగనున్నట్లు ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

నేడే తూర్పు కాపు ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : జిల్లా తూర్పు కాపు సామాజిక వర్గం ఆత్మీయ కలియిక సదస్సు ఈ నెల 29 న ఆదివారం ఎచ్చెర్ల కేశవరెడ్డి స్కూల్ వక్కన జరుగుతుంది. తూర్పుకాపుల ఐక్యత ను చాటిచెప్పే ఈ సదస్సుకు ఉత్తరాంధ్ర జిల్లాల నుండి పెద్ద ఎత్తున తూర్పు కాపు సామాజిక వర్గం ప్రతినిధులు హాజరవుతున్నారు. ఇప్పటికే ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయని నిర్వాహక కమిటీ ప్రతినిధులు డోల జగన్ మోహన్, సురంగి మోహనరావు, శాసపు జోగినాయుడు, లంక గాంధీ, ఇజ్జాడ శ్రీనివాసరావులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుండి తూర్పుకాపు సామాజిక వర్గానికి చెందిన వారు అంతా తరలి రావాలని వారు కోరారు.

మాదక ద్రవ్యాలకు బానిస కావద్దు

విశాలాంధ్ర - మందస : మాదక ద్రవ్యాలకు విద్యార్థులు బానిస కావొద్దని మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలు బలిచేసుకోవద్దని స్థానిక సీఐ ఎం.తిరుపతిరావు కోరారు. శనివారం మందస మండలం బైరి సారంగపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంకల్పం కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

విద్యుత్తు ఛార్జీల పెంపు పాపం జగన్దే

ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర - కవిటి : జగన్ అవినీతి వల్లె విద్యుత్తు భారాలు రాష్ట్రంలో రూ. 1,29,503 కోట్లకు పెరిగిగాయని, గత వైకాపా పాలనే కారణం అని ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన పత్రిక ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ వలన వివిధ విభాగాల్లో పెరిగిన భారాన్నీ అంకెలతో సహా వివరించారు. వినియోగా దారులపై విద్యుత్తు ఛార్జీల భారం రూ.32,166 కోట్లు, విద్యుత్తు సంస్థలపై పెరిగిన అప్పులు రూ. 49,596 కోట్లు,వీటీపీఎస్, కృష్ణపట్నం థర్మల్ ప్లాంట్ల ఏర్పాటులో జాప్యంతో జరిగిన నష్టం రూ.12,818 కోట్లు,పోలవరం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు జాప్యం వలన జరిగిన నష్టం రూ. 4,737 కోట్లు, స్వల్పకాలిక విద్యుత్తు కొనుగోళ్లతో జరిగిన నష్టం రూ. 2,691 కోట్లు, ఏడాదికి 7000 మెగావాట్ల సోలార్ పవర్ వలన రూ.3,850 కోట్లు, అప్పులపై వడ్డీ భారం రూ.10,892 కోట్లు, ఏపీ డిస్కంలు, ఏపీపీడీసీఎల్ నిర్వహణా వైఫల్యాలతో జరిగిన నష్టం రూ. 9,618 కోట్లు, జెన్ కో ప్లాంట్లతలో విద్యుత్తు ఉత్పత్తి తగ్గించడం వల్ల నష్టం రూ. 3,135 కోట్లు మొత్తం రూ.1,29,503 కోట్లని వివరించారు. ఈ విధంగా జగన్ పాపం వలనే ఈ రోజు విద్యుత్తు ఛార్జీలు, పెరుగుతున్నాయని తెలిపారు. మిగులు విద్యుత్ తో పాలన ప్రారంభించిన వైసీపీ ఇతర రాష్ట్రాలకన్నా ఎక్కువ వనరులున్న రాష్ట్రంలో నేడు ప్రధాన కారణం ముమ్మాటికి జగన్ రెడ్డి అవినీతి,కక్షసాధింపు విధానాలే కారణం అని మండిపడ్డారు. 5 ఏళ్లలో 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్లు భారం మోపారని విమర్శించారు.నేడు రాష్ట్రంలో 20 వేల మెగా వాట్ల విద్యుత్ సామర్థ్యం గల విద్యుత్ ప్లాంట్లు చంద్రబాబు పాలనలో నిర్మించినవే అని ఇందువల్లనే రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వగలుగుతున్నామని అన్నారు.

విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - నరసన్నపేట : విద్యార్థులు చదువుతో పాటు సైన్స్ పట్ల అవగాహన కల్గిఉండాలని మండల విద్యా శాఖాధికారి, యు.శాంతారావు అన్నారు. శని వారం సైన్స్ డే సంధర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ను ఆయన సందర్శించారు. ఈ సంధర్భంగా ఎంఈఓ, శాంతారావు మాట్లాడుతూ నేటి ప్రపంచంలో సైన్స్ చేస్తున్న అద్భుతాలను ప్రతీ ఒక్కరూ గమని స్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో ప్రపంచాన్ని సైన్స్ శాసిస్తుందని, సైన్స్పై విద్యార్థులు పూర్తి అవగాహనతో ఉన్నట్లయితే సాంకేతిక పరిజ్ఞానాన్ని అర్ధం చేసుకోవటం మరింత సులభతరమవుతుందని అన్నారు. అనంతరం ఉత్తమమైన పరికరాలను చేసిన విద్యార్థులకు ఎం.ఈ.వో, శాంతారావు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు, పైడి వెంకటరావు, సైన్స్ ఉపాధ్యాయులు, ఎస్.సాయి శ్రీనివాస్ శర్మ, లక్ష్మణరావు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామ సభలలో భూసమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర - కవిటి : రెవెన్యూ గ్రామ సభలు ద్వారా ఆయా గ్రామాల్లోని భూ తగాదాలు, ఇతర భూ సమస్యలు పరిష్క రించుకో వచ్చునని తహసీల్దార్ బి. మురళీ మోహన రావు అన్నారు. ఈ మేరకు శని వారం మాణిక్యపురం గ్రామంలో రెవెన్యూ గ్రామ సభ నిర్వహించి భూసమస్యలపై ధరఖాస్తులు స్వీకరించారు. ఇందులో 35 మంది రైతులు తమ భూసమస్యలపై దరఖాస్తులు చేసుకున్నారు.వారి సమస్యలు త్వరలో పరిస్కారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

తమిళనాడు ఎంపి గోపీనాథ్కు 'మహోన్నత శిఖరాలు' పుస్తక బహూకరణ

విశాలాంధ్ర - పొందూరు : విజయవాడ కె.బి.ఎన్ కళాశాల ఆవరణలో జరుగుతున్న ప్రపంచ ఆరవ తెలుగు రచయితల మహాసభల్లో శనివారం కృష్ణగిరి(తమిళనాడు) ఎం.పి, తెలుగు భాషా ప్రియుడు కె.గోపీనాథ్ కు పొందూరుకు చెందిన శ్రీశ్రీ కళావేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వావిలపల్లి రాజారావు తాను రాసిన "మహోన్నత శిఖరాలు" పుస్తకాన్ని బహూకరించారు. మహాసభల్లో చెరుకూరి రామోజీరావు ప్రాంగణంలో ఈ పుస్తకాన్ని ఆయనకు అందజేసినట్లు రాజారావు తెలిపారు. తెలుగు భాషకు ఆదరణ తగ్గుతున్న ఈ దశలో తెలుగు రచయితల మహాసభలు నిర్వహించడం గర్వకారణంగా ఉందని, మంచి జరుగు తుందని కృష్ణగిరి ఎం.పి గోపీనాథ్ పేర్కొన్నారని, లోక్ సభలో తాను తెలుగులోనే ప్రమాణ స్వీకారం చేసినట్లు తన ఆనందాన్ని రాజారావుతో పంచుకున్నారు. మరిన్ని పుస్తకాలు రాసి తెలుగుభాషకు సేవ చేయాలని ఎం.పి గోపీనాథ్ రచయిత రాజారావుకు సూచించారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - నరసన్నపేట : మండలం లోని గొట్టిపల్లి పంచాయితీ పరిధిలో ఉన్న వృధాశ్రమంలో శనివారం వృద్ధులకు దుప్పట్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. స్థానిక పెద్దపేట వీధిలో ఉన్న భగవాన్ శ్రీ సత్యసాయి మందిరంకు చెందిన భక్తులు ఆధ్వర్యంలో నిర్వహించిన దుప్పట్ల పంపిణీ సుమారు 30 మంది వృద్ధులకు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం వృద్ధాశ్రమానికి వచ్చి, వృద్ధులకు సాయమందిస్తామని తెలిపారు. అంతకు ముందు వృద్ధాశ్రమంలో ఉన్న శ్రీ సత్యసాయి బాబావారి విగ్రహానికి పూలమాలలు వేసి, సాయి భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో సాయి భక్తులు, పాపారావు, సాయి, నాగేంద్ర, శ్రీనివాస్, కృష్ణవేణి, జయ, సంధ్య, బింగు పద్మ, మణి తదితరులు పాల్గొన్నారు.

ఆ మేత పశువులే మెసెసాయి : ఏడీ ఆనందరావు

విశాలాంధ్ర - ఆముదాలవలస : ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్లో గోకులం పేరిట పశు గ్రాసం పంపిణీ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 75శాతం సబ్సిడీతో రైతులకు (ఎస్సీ ఎస్టి) అందించేందుకు వచ్చిన 220 బస్తాలు మేతను పశువులే మేశాయని పశు సంవర్ధక శాఖ ఆముదాలవలస అసి స్టెంట్ డైరెక్టర్ ఆర్ ఆనందరావు తెలిపారు. సోమవారం ఆయనను కలిసిన విలేకరులతో తో మాట్లా డుతూ 220 బస్తాల పశుదానా ఆముదాలవలసకు అప్పటి ఏడి పి శ్రీనివాసరావు వచ్చాయని వివరించారు. ఎవరి పేరున బస్తాలు పంపిణీ చేసిన చివరికి మేసేవి పశువులే కదా అని సమాధానం ఇచ్చారు. కేజీ రూ 15.17 పైసలు అని అందులో కేజీ కి నాలుగు రూపాయలు రైతు చెల్లించాల్సి వుందన్నారు. ఒక్కో బ్యాంకు 200 రూపాయలు రైతు చెల్లించాలని 75%తో మిగిలిన మొత్తం ప్రభు త్వం భరిస్తుందని అన్నారు.50 కేజీలు బస్తా లు 220 సంబంధిత రైతుల కే అందాయి అన్నారు. ఎస్సీ ఎస్టీ రైతు లకు పశువులు లేకపోయినప్పటికీ వారి పేరు నే దాన పంపిణీ చేసినట్లు రికార్డులు ఉన్నాయని అంటూ పశువులకే కదా అని సెలవి చ్చారు. ఒక అవినీతి అధికారి తప్పుడు ఫిర్యాదు లు చేయిస్తున్నారని నిజానికి ఆ ఫిర్యాదు చేసిన వ్యక్తికి పశువులే లేవని తెలిపారు. ఆముదాలవ లస ప్రాంతంలో పశుగణన 66.5% జరిగిందని తెలిపారు. ఏడి పరిధిలో కొత్తవలస అక్కులపేట డాక్టర్ సెంటర్లు ఉన్నాయని గ్రామీణ పశు వైద్య శాలలు ఐదు అవి చీమల వలస కొర్లకోట దూసి కనుగులవలస వంజంగి గ్రామాల్లో ఉన్నాయ న్నారు. పశుగణన నాలుగు వేదాలు గా సేకరిస్తు న్నామని తెలిపారు. సాధారణ గృహాలు, ఎంట ర్ప్రైజెస్, పూర్తి వ్యాపార సంస్థలు, ఇన్స్టిట్యూష న్స్ గణన జరుగుతుందని అన్నారు. ఆముదాల వలస ప్రాంతంలో 24657, గృహ సముదాయాలు ఉన్నాయని ఇందులో ఇప్పటివరకు 16476 గృహ సముదాయాలను సర్వే పూర్తి చేసి వాటికి స్టిక్కర్లు కూడా అతికించినట్లు వివరించారు.

రహదారి మరమ్మతు పనులు ప్రారంభించిన మాజీ సర్పంచ్

విశాలాంధ్ర - టెక్కలి : మండలం మేఘవరం పంచాయితీ పరిధిలోని భీంపురం నుంచి సీతాపురం తారు రహదారి మరమ్మత్తు పనులను లింగాలవలస పంచాయతీ మాజీ సర్పంచ్ సంపతిరావు రవీంద్రనాథ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి చేయాలంటే ఒక్క కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. టెక్కలి నియోజకవర్గ సమస్యలను గుర్తించి వాటిని కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తున్న రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు లాంటి నాయకుడు దొరకడం మన నియోజకవర్గానికి ఎంతో అదృష్టమని అన్నారు. టెక్కలి నియోజకవర్గం లో ప్రతి పంచాయతీలలో రహదారులు సర్వేగంగా కొనసాగుతున్నాయని, త్వరలోనే ప్రతి గ్రామానికి రహదారులుతో అందంగా తీర్చదిద్దబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కెల్లి శ్రీరాములు, రొణంకి లక్ష్మీనారాయణ, బగాది సునీల్, అల్లు మాధవరావు, సంపతిరావు తవిటిరాజు, తమ్మినాన శ్రీనివాసరావు, అన్నెపు శ్యామసుందరరావు, బగాది సుధీర్, దవల శరత్ కుమార్, అన్నెపు పురుషోత్తం, ఈరెసుపేట కృష్ణ రావు, జన్ని లచ్చయ్య, హనుమంతు మోహన్, మల్లిపురం బరికివాడు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఛార్జీలు పెంచినవారే ధర్నాలు చేయడం హాస్యస్పదం

జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి,కాళింగ కార్పోరేషన్ డైరెక్టర్ లోళ్ల రాజేష్



విశాలాంధ్ర - కవిటి : గత ప్రభుత్వ హయాంలో విద్యుత్తు చార్జీలు పెంచిన వారే నేడు ధర్నాలు చేయడం హాస్యాస్పదంగా ఉందని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి,కాళింగ కార్పోరేషన్ డైరెక్టర్ లోళ్ల రాజేష్ అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన కవిటిలో పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ తాను పెంచిన చార్జీలపై తానే ధర్నాలకు దిగుతున్నారని ఎద్దేవా చేశారు. 2019లో టీడీపీ అధికారం కోల్పోయే నాటికి రాష్ట్రం మిగులు విద్యుత్తు కలిగి ఉందని, జగన్ అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్రం అధోగతి పాలయ్యిందని ఆరోపించారు. ప్రజల సొమ్మును అప్పనంగా తన వారికి దోచిపెట్టేందుకు విద్యుత్తు లోటును సృష్టించారని విమర్శించారు.అమలులో ఉన్న పీపీఎలను రద్దు చేయడంతోపాటు సోలార్, విండ్ ఎనర్జీ సంస్థల నిర్వాహకులను బెదిరించి వారిని రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారని పేర్కొన్నారు. ఏపీ జన్ కోను కావాలనే దెబ్బతీసి విద్యుత్తు లోటు పేరుతో విజయసాయిరెడ్డి అండ్ కో నుంచి అధిక ధరలకు విద్యుత్తు కొనుగోలు చేశారన్నారు. ఇలా విద్యుత్తు పై ప్రజలను మోసం చేసిన వ్యక్తి ధర్నాలు చేయడంపై రాజేష్ తప్పుబట్టారు.

విద్యారంగంలో గల సమస్యలను పరిష్కారం చేయాలి : ఎస్ఎఫ్ఐ

విశాలాంధ్ర - టెక్కలి : ఎస్ఎఫ్ఐ 43వ జిల్లా మహాసభలు టెక్కల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. మహాసభకు ప్రారంభంగా విద్యార్థులచే భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి చందు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.రామ్మోహన్ హాజరై మాట్లాడుతూ విద్యారంగంలో ఉండే సమస్యల మీద విద్యార్థుల యొక్క హక్కుల కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని, అందులో భాగంగా దేశంలో మతోన్మాదు భావజాలాలతో విద్యార్థుల మెదడులోకి మనువాదాన్ని చెప్పిస్తే భగత్ సింగ్ వారసులుగా లౌకికత్వాన్ని సమాజంతటా విస్తరిస్తామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాగ్దానాల్లోనే తప్ప వాస్తవాల్లో విద్యార్థులే సమస్యలపై సరైన పరిష్కారాలు చూపించడం లేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే దాదాపుగా ఏడు నెలలు కావస్తున్న ఇది మంచి ప్రభుత్వం అని తమకు తామే ఒక గుర్తింపు కార్డును ఇచ్చుకునే పరిస్థితిలో ఉన్నాయి తప్ప రాష్ట్రంలో గల ప్రధాన సమస్యల మీద ఎటువంటి స్పందన లేదని అన్నారు. ఇప్పటికే విద్యార్థుల సత్తా ప్రపంచ రాజకీయ పరిస్థితులనే మార్చే దిశగా అడుగులు వేస్తుందని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే ఈ దేశంలో కూడా పాల కులకు విద్యార్థులు అటువంటి సమాధానమే చెప్తారని హెచ్చరించారు. సనాతన ధర్మ రక్షణలో ఉంటున్నామని చెప్తూ ప్రజలను మభ్యపెడుతూ ప్రధాన సమస్యలు అయినటువంటి విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ విద్యారంగానికి హానికరమైనటువంటి అన్నిపి రద్దు కొరకు ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రజాప్రతినిధులు ఇటువంటి రక్షణను చేపడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బి.హరీష్ మాట్లాడుతూ అటు ఇచ్చాపురం నుండి ఎచ్చెర్ల నియోజకవర్గం దాకా జిల్లా వ్యాప్తంగా ఉండే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పైన ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని, వారికోసం ఎంతటి ఉద్యమాన్ని అయినా భవిష్యత్తులో చేయడానికి సంసిద్ధమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా గర్ల్స్ కన్వీనర్ పి.పవిత్ర మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల అభ్యున్నత కోసం వాగ్దానాలు మాత్రమే చేస్తున్నారని వాస్తవాలు అవి వెలుగు చూడడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు లోపే రాష్ట్రంలో ఎన్నో హత్యలు అత్యాచారాలు జరిగిన ప్రజాప్రతినిధులు కేవలం పత్రికా ప్రకటనలు పరిమితమయ్యారని మహిళల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు యు దుర్గాప్రసాద్ సిహెచ్ రాజు జిల్లా సహాయ కార్యదర్శి ఎం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ తప్పనిసరిగా అమలు చేయాలి

విశాలాంధ్ర - కవిటి : పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు అందజేయాలని ఎంఈవోలు ధనుంజయ మజ్జి, చిట్టిబాబులు అన్నారు.ఈ మేరకు శనివారం వారు రాజపురంలో ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ రోజు మెనూ సక్రమంగా అమలు చేసి రుచికరమైన భోజనం విద్యార్థులకు అందించాలని కోరారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఈశ్వరరావు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

బడ్జెట్ సమావేశం ఆమోదం

విశాలాంధ్ర-పోలాకి : మండలంలో మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం గౌరవాధ్యక్షులు ముద్దాడ దమయంతి బైరాగి నాయుడు అధ్యక్షతన జరిగిన బడ్జెట్ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 2024-25 సంవత్సరం సవరణ బడ్జెట్ మరియు 2025-26 సంవత్సరం అంచనా బడ్జెట్ సమావేశంలో ఆమోదించడమైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్, వైస్ ఎంపీపీ కోట అప్పారావు, తాతారావు, యాగంటి లక్ష్మణరావు, పైల మల్లేశ్వరరావు, సుంకర ప్రసాదరావు, తమ్మినేని శారద, కరిమి ఉమా పైడమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు బానిస కావద్దు

విశాలాంధ్ర-మందస: మాదకద్రవ్యాలకు విద్యార్థులు బానిస కావోద్దని మాదకద్రవ్యాల కు అలవాటు పడి జీవితాలు బలిచేసుకోవద్దని స్థానిక సీఐ ఎం.తిరుపతిరావు కోరారు. శనివారం మందస మండలం బైరి సారంగపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంకల్పం కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థులు క్రమ శిక్షణతో మెలిగి ఉన్నత స్థాయికి ఎదగాలని తల్లితండ్రులకు విద్యా సంస్థకు మంచి పేరు తేవాలని కోరారు.చెడు అలవాట్లకు బానిస కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు స్టేషన్ సిబ్బంది తో పాటు జెడ్ పీ ఉన్నత పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

కీర్తి రాయి చెరువును సుందరంగా తీర్చిదిద్దండి

విశాలాంధ్ర -వలాస: పలాస -కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి కాశీబుగ్గలో ఉన్న కీర్తిరాయి చెరువు దుర్గంధపూరితంగా తయారైందని చెరువులో పూడిక తీయించి సుందరంగా తీర్చిదిద్దాలని పలాస నియోజకవర్గ జనసేన నాయకులు కోన కృష్ణారావు కోరారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కమిషనర్ నడిపెన రామారావుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల క్రితం కాశీబుగ్గ ప్రజలు కీర్తిరాయి చెరువులో స్నానాలు చేసే వారని, చెరువు నీరును వంటకాలకు కూడా వాడేవారిని గుర్తు చేశారు. ప్రస్తుతం చెరువు పూర్తిగా పాడైపోయిందని ప్రజలందరికి ఉపయోగకరంగా అందమైన పార్క్ గా తయారుచేయించాలని కోరారు.

మృతుని కుటుంబాన్ని మాజీ మంత్రి శివాజీ పరామర్శ

విశాలాంధ్ర -వజ్రపుకొత్తూరు: వజ్రపుకొత్తూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు బుల్లోజ్ శశిభూషణ్ తండ్రి బుల్లోజు గురుమూర్తి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి గౌతు శివాజీ శనివారం ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. శివాజీ వెంట వజ్జ బాబురావు పి విఠల్ సూరాడ మోహన్ రావు మల్ల శ్రీనివాసరావు కనిత. సురేష్ లైసెట్టి భీమా రావు ఎస్ కామేశ్వరరావు తదితరులు ఉన్నారు.

లెప్రసీ కాలనీలో రూ. 50లక్షలతో రహదారి నిర్మాణం

విశాలాంధ్ర -నరసన్నపేట: పట్టణంలోని వీరన్నాయుడు కాలనీ సమీపంలో ఉన్న లెప్రసీ కాలనీలో శనివారం సిమ్మెంట్ రహదారి నిర్మాణానికి మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, వైస్ సర్పంచ్, సాసువల్లి కృష్ణబాబు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి దృష్టికి లెప్రసీ కాలనీ సమస్యలు తీసుకువెళ్ళగా, సిమ్మెంటు రహదారి నిర్మాణానికి రూ.50లక్షలు మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ ఈ.ఓ, పి.ద్రాక్షాయిణి, టి.డి.పి నాయకులు, కింజరాపు రామారావు, గొలివి రామారావు, వైసిపి నాయకులు, నేతింటి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 35 మంది ఎంపిక

విశాలాంధ్ర-రణస్థలం: న్యూలాండ్ పరిశ్రమ, హైదరాబాద్ వారు రణస్థలం మండల కేంద్రములో సాయి జూనియర్ కళాశాలలో ఇంటర్ ఉత్తీర్ణిత సాధించిన విద్యార్థులకు నిర్వహించిన జాబ్ మేళా లో 35 మంది శనివారం ఎంపికైనట్లు కో ఆర్డినేటర్ విజయకృష్ణ తెలిపారు. వీరికి పరిశ్రమ యాజమాన్యం డిగ్రీ ఉచితంగా చదివించడంతో సహా ఏడాదికి రెండు లక్షల వేతనం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ కామేశ్వరరావు, బలివాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కానిస్టేబుల్ దేహదారుధ్య పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల :పోలీసు కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో భాగంగా ఈ నెల 30వ తేదీ నుంచి ఎచ్చెర్ల సాయుధ పోలీసు మైదానంలో శారీరక దారుఢ్య పరీక్షలను పకడ్బందీగా నిర్వహించనున్నట్టు ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి తెలిపారు. సాయుధ మైదానాన్ని శనివారం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రాథమిక రాత పరీక్షలో 7,390 మంది ఉత్తీర్ణులయ్యారని, ఇందులో 1,175 మంది మహిళలు, 6,215 మంది పురుషులని చెప్పారు. డిసెంబరు 30వ తేదీ నుంచి జనవరం 18వ తేదీ వరకు దేహదారుఢ్య పరీక్షలు జరగనున్నాయని చెప్పారు. ఫిజికల్ మెజర్మెంట్స్ ఎఫిషియన్సీ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుం దా సిబ్బంది బాధ్యతగా పనిచేయాలన్నారు. ఏపీ స్టేట్ లెవెల్ రిక్యూట్మెంటు బోర్డు ఆదేశాలు, నియమ నిబంధనలను కచ్చితంగా అమలయ్యేలా చూడాలన్నారు. ఈ మైదానంలో ఒక పద్ధతి ప్రకారం క్యూ లైన్లో అభ్యర్థులను అనుమతించాలన్నారు. దేహదారుఢ్య పరీక్షలకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, సీసీ కెమెరాల పర్యవేక్షణలో పారదర్శకంగా జరిగేలా చర్యలు తీస కుంటున్నామన్నారు. వైద్య శిబిరాన్ని, అంబులెన్సు అందుబాటులో ఉంచుతున్నట్టు చెప్పారు. అభ్యర్థులు మైదానంలోకి ప్రవేశించిన మొదలు శారీరక దారుఢ్య పరీక్షలు పూర్తయ్యేవరకు వారికి అర్థమయ్యేలా ప్రతీ అంశాన్ని సూచిక బోర్డులు ఏర్పాట చేయాలన్నారు. దేహదారుఢ్య పరీక్షలకు వచ్చే అభ్యర్థులు తమతో పాటు నోటిఫికేషన్లో పొందుపర్చిన ఒరిజనల్ సర్టిఫికేట్లన్నీ తీసుక రావాలన్నారు. కాల్ లెటర్ సూచించిన విధంగా ఒరిజనల్ సర్టిఫికేట్లతో పాటు ఒక సెట్ అటెస్టెడ్ జిరాక్స్ కాపీలను తప్ప నిసరిగా సమర్పించాలి. కాల్ లెటర్లో తెలిపిన ప్రకారం నిర్దేశించిన తేదీ, సమయాన్ని హాజరుకావాలి. నిర్ణీత సమయానికి అభ్యర్థులు హాజరుకాని ఎడల మైదానంలోకి అనుమతించబడదు. అభ్యర్థులు మినహా మిగిలిన ఎవ్వరినీ అనుమతించబడరు. ప్రాథమిక పరీక్షలో ఉత్తీర్ణులైన కాపీని తప్పనిసరిగా తీసుకురావాలి. సెల్ ఫోన్లు. ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించ బడవన్నారు. ప్రాథమిక పరీక్షలో ఉత్తీర్ణులైన కాపీని తప్పనిసరిగా తీసుకురావాలి. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతిం చబడవు. అభ్యర్థులు ఒకసారి మైదానంలోనికి ప్రవేశించిన తర్వాత పరీక్షలు పూర్తయ్యేవరకు తిరిగి బయటకు పంపబడరు. దేహదారుఢ్య పరీక్షలకు హాజరగు అభ్యర్థులు వాటి యొక్క వివరాలు వెరిఫికేషన్ సమయంలో అధికారులకు తెలియజేయాలి. పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇస్తామని చెప్పే దళారీల మాటలను నమ్మొద్దు. ఎవరైనా ఉద్యోగాలు ఇస్తామని ప్రచారం చేస్తే వారి సమాచారాన్ని పోలీసు వారికి తెలియజే సిన వారి వివరాలు గోప్యం ఉంచి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అట్టి వ్యక్తులు తారసపడతే ఫోన్ నెంబరు 63099 90800, 63099 90911కు సమాచారం అందించాలి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కేవీ రమణ. డీఎస్పీలు అప్పారావు. మూర్తి, ప్రసాదరావు, శేషాద్రి, రాంబాబు, శివరామిరెడ్డి, ఏవో గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ సమావేశానికి సభ్యులు డుమ్మా... అయినా ఆమోదం

గౌరవ వేతనాల కోసం నిలదీసిన ఎంపీటీసీ సభ్యులు

విశాలాంధ్ర -సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించాలంటే మొత్తం సభ్యుల్లో మూడో వంతు హెాజరయితే మాత్రమే సమావేశం నిర్వహించాలి. తగినంతమంది సభ్యులు హెాజరుకాకుంటే వేరేరోజుకు సమావేశం వాయిదా వేయాలని నిబంధనలు ఉన్నాయి. అయితే సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయ అధికారులు నిబంధనలు పాటించకుండా, కొంతమంది సబ్యులు డుమ్మా కొట్టిన మండల బడ్జెట్ సమావేశం నిర్వహించారు. మండల పరిషత్ 2024-25 ఆర్థిక సంవత్సర సవరణ బడ్జెట్ 2025-26 సంవత్సరపు బడ్జెట్ ఆమోదం కోసం బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఎంపిటిసి సభ్యులు హెాజరు కావాలని ఎంపిడివో కార్యాలయం అధికారులు ఆహ్వానం పలికారు. 20 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా, మూడో వంతు ఏడుగురు హెాజరు అయితే కోరం పూర్తయి అప్పుడు సమావేశం ప్రారంభించాలి. అయితే శనివారం జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపిపి మేరుగు అప్పారావు రాజేశ్వరి, నౌపడ ఎంపిటిసి బచ్చల సుధాకర్, లక్కివలస ఎంపిటిసి చింతల రాజులు, చినతుంగాం ఎంపిటిసి వాడరేవు జగది, మేఘవరం, సూరాడ రాజారావు, ఆర్ హెచ్ పురం ఎంపిటిసి సవరరాజు హెాజరయ్యారు. ఆరుగురు సభ్యులు మాత్రమే హెాజరుకాగా, ఏకంగా ఎంపీడివో జయంత్ ప్రసాద్ సభలో తొలిపలుకు పలికి సమావేశం ప్రారంబించడంతో విస్మయం వ్యక్తం చేశారు. సభలో కార్యాలయంలో ఏవో కుమార్ బడ్జెట్ చదువుతుండగా, మధ్యలో ఆర్‌హెచ్‌ఎపురం ఎంపీటీసీ సభ్యుడు సవరరాజు వచ్చారు. సభ పూర్తవుతుందన్న సమయంలో మేఘవరం ఎంపిటిసి సూరాడ రాజారావు వచ్చారు. సమావేశాల అనంతరం మండల పరిషత్ అధికారులు రాజారావుతో రిజిస్టర్లో హెాజరుపట్టిలో సంతకం చేయించారు. అయినపట్టటికీ అరుగుల సభ్యులు మాత్రమే ఉండగా కోరంపూర్తి కాకపోయినా, ఏకంగా 2024-25 ఆర్థిక సంవత్సరం గాను 51కోట్ల 78 లక్షల 2 వేల 945 రూపాయలతో సవరణ బడ్జెట్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 57 కోట్ల 8 లక్షల 62 వేల 804 రూపాయతో ఆమోదించారు. తమ వేతన బాకాయి లు వెంటనే చెల్లిచా%శీ%లని ఎంపీటీసీ సబ్యులు చింతాడ జయచిన్నారావు, సూరాడ రాజారావు, బచ్చల సుధాకర్ లు అధికారులను నిలదీశారు. టెక్కలి, కోటబొమ్మాళి, నందిగాం మండలాల్లో గౌరవ వేతనాలు చెల్లించిన, సంతబొమ్మాళి మండలములో ఇంతవరకు చెల్లించలేదని అన్నారు.

సమస్యల పరిష్కార వేదిక ఐతమ్ హేక్ఆన్

విశాలాంధ్ర-టెక్కలి: ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల నిర్వహిస్తున్న జాతీయ స్థాయి హేక్ఆన్ ఆవిష్కార్ సమస్యల పరిష్కార వేదికని హైదరాబాదు సిసిసి డిజిటల్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ ఫౌండర్ సిఈఓ నాగవీర్ వుండవల్లి అన్నారు. ఈ మేరకు 48 గంటల హేక్థాన్ ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు తరగతి గదుల్లో నేర్చుకున్న నైపుణ్యతలను వ్యక్తీకరించుటకు ఈ వేదిక ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. వ్యక్తిగతంగా, సామాజికంగా ఉన్న సమస్యలను సాంకేతికత ద్వారా పరిష్కారం చూపడమే విద్య యొక్క ఆవస్యకతని చెప్పారు. ప్రతీ విద్యార్థికి లక్ష్యం ఉండాలని ఆ లక్ష్యం దిశగా అడుగులు వేయాలన్నారు. ఒక్కో విద్యార్థి భారతంలోని అర్జునులేనని ద్రోణాచార్యుల వంటి నేటి ఆచార్యుల మార్గదర్శకత్వంలో లక్ష్యాలను ఛేదించాలన్నారు. తక్కువ శ్రమ, డబ్బు, కాలం ఆదా కావడంమే నూతన ఆవిష్కార్ లక్ష్యం కావాలన్నారు. భవిష్యత్కాలమంతా కృత్రిమ మేథ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) దేనని ఆయన వివరించారు. ఏ రంగంలో నైనా విద్యార్థులు రాణించాలంటే ప్రధానంగా స్కిల్ ఐక్యూ, రోల్ ఐక్యూ విధిగా ఉండాలన్నారు.స్కిల్ ఐక్యూ అంటే తెలుసుకున్న నైపుణ్యతలను బహిర్గతం చేయడం, రోల్ ఐక్యూ అంటే ఒకే వ్యక్తి ఏదైనా ఒక ప్రాజెక్టును రూపకల్పన చేసి ఆచరనలో పెట్టడమని అన్నారు. ఇటు వంటి లక్షణాలు కలిగిఉన్న వ్యక్తులు సర్వత్రా గుర్తింపు పొందుతారన్నారు. కార్యదర్శి ఎల్.ఎల్. నాయుడు, డైరెక్టర్ ప్రొఫెసర్ వివి. నాగేశ్వరరావు లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతీ ఇంటిలో ఒక ఎంటరెన్యూర్ ఉండాలని ఆకాంక్షిస్తున్నారని అన్నారు. కంపెనీలకు కావలసిన ప్రాక్టికల్ నాలెడ్జ్ ను వృద్ధి చేసుకోడానికి ఇటువంటి వేదికలు దోహద పడతాయన్నారు. దేశంలోని 19 రాష్ట్రాల నుండి 50 వరకు విద్యార్థి బృందాలు పాల్గోవడం ఆనందంగా ఉందన్నారు. మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి నినాదాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావిధానంలో ఎన్నోమార్పులు తీసుకువస్తున్నాయని, నైపుణ్యతలు వృద్ధి చేయుటకు అనేక సంస్కరణలు చేపడుతున్నాయని వాటిని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్సవంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎఎస్.శ్రీనివాసరావు, పలువురు డీన్లు, అసోసియేట్ డీన్లు, హెచ్ ఒడిలు హేక్స్ కన్వీనర్ డాక్టర్ జి.సతీషకుమార్, స్పాన్సర్ షిప్ లీడ్ గా డాక్టర్ ఎంవిఎస్ఎస్.సంతోష్ కుమార్, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ జి.సురుష్ కుమార్, గిరీష్ కుమార్, స్టూడెంట్ కన్వీనర్ గా సాయిశ్రీనివాస్, కో-కన్వీనర్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు

శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: విద్యుత్ చార్జీల భారం ప్రజలపై మోపారంటూ ఆందోళన చేసే అర్హత వైసీపీ కి లేదని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ ధ్వజమెత్తారు. వైకాపా ఐదేళ్ల పాలనలో విద్యుత్ కొనుగోళ్ల పేరుతో ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయలు నష్టం వాటిల్లేలా చేసి ప్రజలను మోసం చేశారన్నారు. నగరంలోని విశాఖ-ఏ కాలనీలోని తన కార్యాలయంలో విలేకరులతో శనివారం మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి నేటి వరకు కరెంట్ కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందిస్తున్నామన్నారు. వైసీపీ పాలనలో అధిక రేటుకు విద్యుత్ను కొనుగోలు చేసి దోపిడీకి పాల్పడిన అవినీతిపరులంతా రాష్ట్ర ఖజానాకు చేసిన నష్టాన్ని పూడ్చేందుకు తమ ప్రభుత్వం శ్రమిస్తోందన్నారు. తక్కువ ధరకే దొరికే విద్యుత్ ను ఎక్కువ ధరకు కొనుగోలు చేసి పెనుభారాన్ని వైసీపీ ఆధ్వర్యంలో విద్యుత్ సంస్థలపై మోపారన్నారు. అన్ని వ్యవస్థల్లోనూ అవినీతి కేంద్ర బిందువుగా చేసుకొని ఐదేళ్ల పాటు ప్రజాధనాన్ని లూటీ చేసిన వైసీపీ నేతలు ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ధర్నాలు చేస్తున్నారని గొండు శంకర్ ప్రశ్నించారు. విద్యుత్ చార్జీల వ్యవహారంపై దమ్ముంటే చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ అన్ని వ్యవస్థల పనితీరు మెరుగుపరుస్తూ సమిష్టిగా ముందుకు సాగుతున్నామన్నారు. ఉనికి కోసం వైసీపీ అడపాదడపా ఇలాంటి కార్యక్రమాలు చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రజా విశ్వాసంతో పాటు పార్టీ శ్రేణుల నమ్మకాన్ని కూడా ఆ పార్టీ కోల్పోయిందని ఆయన విమర్శించారు. తమ పాలనలో ప్రజలంతా ఆనందంగా ఉన్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ శీర రమణయ్య, టిడిపి నాయకులు చిట్టి మోహన్, పాండ్రంకి శంకర్, ఎందు చిన్నారావు, పంచిరెడ్డి అప్పలనాయుడు తదితరులున్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

డిఎస్పి డిఎస్ఆర్విఎస్ఎన్ఆర్. మూర్తి

విశాలాంధ్ర-టెక్కలి: డివిజన్ పరిధిలో ఉన్న ప్రజలు నూతన సంవత్సర వేడుకలు నిబ్బందులను అతిక్రమిస్తే చర్యలు తప్పవని డిఎస్పి డిఎస్ఆర్విఎస్ఎన్ఆర్. మూర్తి అన్నారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలు జరుపుకునేటప్పుడు ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఉండేటట్లు చూసుకోవాలని అన్నారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రి వేడుకలు 12 గంటల నుండి 12:30 నిమిషాలు సమయంలోనే జరుపుకోవాలని తెలిపారు. రాత్రి సమయాలలో 12:30 తర్వాత బహిరంగమైన ప్రదేశాలలో మరియు రహదారులపై గుమీగూడరాదని, రహదారిపై బాణాసంచా కాల్చడం వంటి పనులు చేయకూడదని, రహదారులపై గుంపులు గుంపులుగా తిరగరాదని, పెద్ద సైరన్లు కొట్టుకుంటూ వాహనాలు నడపరాదని, మద్యం సేవించే వాహనాలు నడపకూడదని, రహదారిపై కేకలు అల్లర్లు వంటి పనులు చేయకూడదని అన్నారు. రహదారులపై డీజే మరియు పెద్ద శబ్దాలు వచ్చేలా డాన్సులు, పార్టీలు నిషేధమని తెలిపారు. రహదారులపై పెద్ద పెద్ద స్క్రీన్ లతో సినిమాలు ప్రదర్శించకూడదని, 12:30 గంటల సమయం తరువాత అత్యవసరం అయితే తప్ప, బయటికి రాకూడదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పోలీసు వారు నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, లేనిచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు అర్బన్ సీఐ అంబటి విజయ్ కుమార్ ఉన్నారు.

పోలీస్ పరీక్షలలో దళారులను నమ్మి మోసపోవద్దు... ఎచ్చెర్ల పోలీస్ గ్రౌండ్లో కానిస్టేబుల్ అభ్యర్థులకు జరగనున్న దేహధారుఢ్య పరీక్షలలో అభ్యర్థులు దళారులను నమ్మి మోసపోవద్దని డిఎస్పి మూర్తి అన్నారు. ఫిజికల్ పరీక్షలలో ఉత్తీర్ణత చేయిస్తామని ఎవరైనా నమ్మిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఈ విషయంలో నిరుద్యోగ అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

అవయవదాత జోగారావుకు కన్నీటి నివాళులు

విశాలాంధ్ర-మందస : రోడ్డు ప్రమాదంలో తాను మరణిస్తూ మరో నలుగురికి పునర్జన్మనిచ్చాడు.. జోగారావు. పుట్టెడు శోకంతో ఆ తల్లిదండ్రులు తమ బిడ్డ అవయవాలను దానం చేస్తూ ఎందరికో ఆదర్శమయ్యారు. తమ కుమారుడిని ఆనలుగురులో చూసుకుంటామని వారు కన్నీటి పర్యంతమయ్యారు. జోగారావు అమర్ హే అంటూ నినాదాలు చేశారు. వివరాల్లోకి వెళితే... మందస మండలం సిగిడివీధికి చెందిన కొణికి జోగారావు (28) ఈ నెల 25న రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. బ్రెయిన్‌లో రక్తస్రావం జరగడంతో శ్రీకాకుళంలో మెడికవర్ హాస్పిటల్ కు తరలించారు. అతన్ని రక్షించడానికి రెండు రోజులపాటు వైద్యులు తీవ్రంగా శ్రమించారు. దురదృష్టవశాత్తు శుక్రవారం బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు నిర్ధారించారు ఆ తర్వాత అవయవదానంపై మెడికెవర్ హాస్పిటల్ వైద్య బృందం వారి తల్లిదండ్రులు మల్లేశ్వరరావు, యల్లప్పు, కుటుంబ సభ్యులు, బంధువులకు అవగాహన కల్పించారు. వారి అంగీకారంతో కిడ్నీలు (మూత్రపిండాలు), లివర్, గుండె తొలగించారు. జీవన్ ధాన్ ఆధ్వర్యంలో అవసరం ఉన్నచోటికి, లివర్, కిడ్నీలు తరలించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. జోగారావు గుండెను చెన్నై ఎంజీఎంకు, ఒక కిడ్నీని వైజాగ్ మెడికవర్ కు మరో కిడ్నీని విశాఖపట్నం కిమ్స్ కు, ఊపిరితిత్తులు హైదరాబాద్ కిమ్స్ కు తరలించారు. గుండె, కాలేయాన్ని తొలుత విశాఖపట్నం ఎయిర్ పోర్టు, కిడ్నీలను జాతీయ రహదారి ద్వారా రోడ్డు మార్గన విశాఖపట్నం మెడికవర్, కిమ్స్ ఆసుపత్రులకు గ్రీన్ చానల్ ద్వారా అవయవాలు సక్రమంగా చేరేటట్లు చర్యలు తీసుకున్నారు.

జోగారావు ఘన నివాళి : జోగారావు మృతదేహానికి జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, మెడికవర్ ఎండి డాక్టర్ దానేటి శ్రీధర్ నివాళులర్పించారు. కుటుంబసభ్యులు బంధువులు స్నేహితులు శ్రద్ధాంజలి ఘటిస్తూ కన్నీటి వీడ్కోలు పలికారు.

ఆర్థిక సంస్కరణల పితామహుడు మన్మోహన్ : ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ టీం

విశాలాంధ్ర -ఆమదాలవలస: ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు వ్యవస్థలను ప్రగతి పథంలో నడిపించే పితామహుడు డాక్టర్ మన్మో హన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు అని ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఎన్ సన్యాసిరావు, కె వి కె టి శ్రీహరి, హార్టికల్చరల్ రీఛార్జ్ స్టేషన్ సైంటిస్ట్ డాక్టర్ టి రాజశేఖర్‌లు అన్నారు. మాజీ ప్రధాని కీ.శే. డా. మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులఅర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ వరుసగా రెండు పర్యాయాలు ప్రధానమంత్రిగా ఆర్థికమంత్రిగా, ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ ఛైర్మన్‌గా, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా ఇలా ఎన్నో పదవులు చేపట్టి దేశానికి ఘననీయమైన సేవలందించిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన 1991లో ఆర్థికమంత్రిగా చేపట్టిన ఆర్థిక సంస్కరణల ఫలితంగా దేశం ఎంతగానో అభివృద్ధి చెందిందని అలాంటి మహనీయుణ్ణి దేశం కోల్పోవడం విచారకరమని తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో అయంతి ఉద్యాన వనశాఖ అధికారి బూర్జ స్టాఫ్ అనూప్, బి శంక రరావు, సీఈఓ మన్యం సహజ ఎఫ్ పి సి యం రవి, సీఈఓ మాతోట వన సహజ ఎఫ్‌పిసి తదితరులు ఉన్నారు.

అంగన్వాడీ పనుల పట్ల ఎం.పి.పి, మురళీధర్ ఆగ్రహం



విశాలాంధ్ర -నరసన్నపేట: మండలంలోని ఇటీవల అంగన్వాడీ భవనాలకు మంచినీటి సదుపాయం, మరుగుదొడ్లు నిర్మాణాలపట్ల ప్రజా ప్రతినిధులకు ఎటువంటి సమాచారం ఇవ్వక పోవటంపై ఎం.పి.పి, ఆరంగి మురళీధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిపి, మురళీధర్ మాట్లాడుతూ మండలంలో ఎన్నికైన సర్పంచ్‌లు, ఎంపిటిసిలకు సమాచారం ఇవ్వకుండా పనులు చేపట్టం సరికాదని, అంగన్వాడీ భవనాలకు చేసిన మరుగుదొడ్లు, మంచినీటి సదుపాయాలకు సంబంధించిన పనుల్లో నాణ్యత లేకుండా చేశారని, వీటిపై క్వాలిటీ అధికారులపై ఫిర్యాదు చేస్తామన్నారు. అనంతరం ఎంపిడిఓ, బొడ్డేపల్లి మధుసూధనరావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ప్రతీ గ్రామంలో సూర్య ఘర్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించి, సోలార్ పథకాన్ని ప్రతీ ఇంటిపై పెట్టేలా సర్పంచ్‌లు, ఎంపిటిసిలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖాధికారులు, టిడిపి ప్రతినిధులు, వైసిపి ప్రతినిధులు పాల్గొన్నారు.

సిక్కోలు డ్వాక్రా బజారుకు మందస డ్వాక్రా ఉత్పత్తులు

విశాలాంధ్ర-మందస: జిల్లా కేంద్రంలో గల ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్ లో జనవరి 3 నుంచి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న స్వయం శక్తి సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల ఎగ్జిబిషన్ కమ్ సేల్ డ్వాక్రా బజారుకు మందస మండల పరిధిలోగల చిన్న బరంపురం మహిళలు తయారు చేసిన హస్తకళలు, కొయ్య బొమ్మల యూనిట్ కు ప్రత్యేకమైన స్టాల్ ను ఏర్పాటు చేస్తున్నట్లు వెలుగు ఐటీడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. వీటితోపాటు ప్రత్యేకంగా మందసాలో తయారవుతున్న స్వీట్స్, స్నాక్స్ ,ప్రత్యేకంగా కోవాను డ్వాక్రా బజార్ కు పంపిస్తున్నట్లు ఆయన వివరించారు. జిల్లాలో గల అందరూ ఈ డ్వాక్రా బజార్ ను సద్వినియోగం చేసుకొని మీరు తయారు చేసిన వస్తువులను అక్కడ ప్రదర్శించి అమ్ముకోవచ్చని తెలిపారు. అదే విధంగా సందర్శకులు అందరూ మహిళలు ప్రత్యేకంగా తయారు చేసిన వస్తువులను తిలకించి కొనుక్కోవచ్చు అని కూడా వివరించారు. వారం రోజులు తమ వస్తువులను ప్రదర్శించి అమ్ముకోవడానికి వచ్చిన మహిళలకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా మంచి షెల్టర్ తో పాటు భోజన వసతి కూడా కల్పిస్తారని, సిక్కోలు డ్వాక్రా బజార్ ను అందరూ సద్వినియోగ పరుచుకోవాలని మహిళలకు సూచించారు.

న్యాయ విజ్ఞాన సదస్సులను సద్వినియోగం చేసుకోండి

జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్న లత

విశాలాంధ్ర -జలుమూరు: రాష్ట్ర ప్రభుత్వం న్యాయస్థానాల ద్వారా గ్రామస్థాయిలో ఈ ప్రజల కోసం ఏర్పాటు చేసిన న్యాయవిజ్ఞాన సదస్సును ప్రజలు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోటబొమ్మాళి జూనియర్ సివిల్ జడ్జ్ ప్రసన్న లత అన్నారు. జలుమూరు మండల కేంద్ర సర్వసభ్య సమావేశంలో శనివారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని పలు సూచనలు సలహాలు అందజేశారు. మహిళలకు మగ పిల్లలకు ఆడపిల్లలకు సమానంగా జీవించే హక్కు ప్రభుత్వాలు కల్పిస్తున్నందున చట్టాలు రాజ్యాంగాన్ని మహిళలు ప్రజలు ఉల్లంఘించకుండా నడవాలని ఆమె సూచించారు. ఆమెతో పాటు మండల అభివృద్ధి అధికారి కే అప్పలనాయుడు, తాసిల్దార్ జన్నీ రామారావు, పలువురు అధికారులు మహిళలు పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కారానికే సదస్సులు

విశాలాంధ్ర-పోలాకి: మండలంలో రైతుల సమస్యల పరిష్కారానికే సదస్సులని తహసిల్దార్ ఎం సురేష్ కుమార్ అన్నారు. శనివారం భూ సమస్యలు పరిష్కారానికి కొండలక్కివలస మగతాపాడు కోడూరు రెవెన్యూ గ్రామాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకే ఈ రెవెన్యూ సదస్సులని ఆయన అన్నారు. రైతులకు సంబంధించి సమస్యలు ఉన్నట్లయితే సభ దృష్టికి తీసుకురావాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ కరుకోల రమేష్ బాబు రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ కూన గాయత్రి కె అమ్మి నాయుడు విఆర్వో చక్రధర్ వీఆర్ఎ కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో సొండిపూడి విద్యార్థులు

విశాలాంధ్ర -మందస: విజయవాడలో ఈ నెల 30 న జరగబోయే రాష్ట్ర స్థాయి కౌశల్ పోటీలో పాల్గొనుటకు గాను శ్రీకాకుళం జిల్లా తరుపున మందస మండలం సొండిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతికి చెందిన విద్యార్థులు డొక్కరి మాధవి, భాగ్యలక్ష్మి పాణిగ్రహిలు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బుగత సుందర్ సాల్మన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. రీల్స్, క్విజ్ పోటీల విభాగంలో 26 జిల్లాలు పాల్గొంటాయని అందులో మన శ్రీకాకుళం ప్రథమ స్థానంలో ఉండేలా సొండిపూడి విద్యార్థులు కృషి చేయాలని కోరారు. గైడ్ టీచర్ గా ఎస్. అప్పారావు వారితో వెళుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్. కరుణాకర్, వై. తులసీదాస్, ఎస్. నారా యనరావు, కె.వి. రమణ, చంటి బాబు, జ్యోష్ణ శుభాకాంక్షలు తెలియ జేశారు.